GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 6 | సంచిక : 332 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శుక్రవారం 26-07-2024 | పేజీలు : 3

జూరాల ప్రాజెక్టుకు వరద పోటు

- 42 గేట్లు ఎత్తివేత

టీ మీడియా, జూలై 25, మహబూబ్నగర్:

గద్వాల జిల్లాలోని జూరాల ప్రాజెక్టుకు భారీగా వరద పోటెత్తింది. దీంతో అధికారులు ప్రాజెక్టు 42 గేట్లు ఎత్తివేశారు. ప్రస్తుతం ప్రాజెక్టులోకి 2.06 లక్షల క్యూసెక్కుల వరద వస్తున్నది..జలాశయం నుంచి 1.97 లక్షల క్యూక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. ఇందులో స్పిల్వే ద్వారా 1.69 లక్షల క్యూసెక్కులు, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 24,201 క్యూసెక్కులు, నెట్టెంపాడు లిఫ్టు 1500 క్యూసెక్కులు, భీమా లిఫ్టు 1300 క్యూసెక్కుల చొప్పున నీటిని విడుదల చేస్తున్నారు. జూరాల పూర్తిస్థాయి నీటిట్టం 318.51 మీటర్లు కాగా ఇప్పుడు 316.71 మీటర్ల వద్ద నీరు ఉన్నది. అదేవిధంగా ప్రాజెక్టులో 9.65 టీఎంసీల నీటి నిల్వకుగాను ప్రస్తుతం 6.23 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది.

2.91 లక్షల కోట్లతో భట్టి బడ్జెట్

- మూలధన వ్యయం 33 వేల 487 కోట్లుగా అంచనా
- వారసత్వంగా రు.6.70 లక్షల కోట్ల అప్పులు
- కాంగ్రెస్ వచ్చాక 42 వేల కోట్ల బకాయిలు చెల్లింపు
- రైతులకు క్వింటాల్‌కు రూ. 500 బోనస్

టీ మీడియా,జులై 25,హైదరాబాద్ బ్యూరో :

తెలంగాణ దశ దిశను మార్చేందుకు రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణం ప్రాజెక్టు చేపట్టినట్లు రాష్ట్ర ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. సూపర్ గేమ్ ఛేంజర్ కానున్న రీజనల్ రింగ్ ప్రాజెక్టుకు పెద్ద పీట వేయనున్నట్లు బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు భట్టి.

రీజినల్ రింగ్ రోడ్డుకు మహర్దశ

తెలంగాణ దశ దిశను మార్చేందుకు రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణం ప్రాజెక్టు చేపట్టినట్లు రాష్ట్ర ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. సూపర్ గేమ్ ఛేంజర్ కానున్న రీజనల్ రింగ్ ప్రాజెక్టుకు పెద్ద పీట వేయనున్నట్లు బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు భట్టి. ట్రిపుల్ ఆర్ రోడ్డు అందుబాటులోకి వస్తే తెలంగాణ పట్టణ రాష్ట్రంగా మారుతుందని అన్నారు. హైదరాబాద్ ఔటర్ రింగు రోడ్డుకు సుమారు 40 కి.మీ దూరం నుంచి ఉత్తర, దక్షిణ భాగాలుగా ఆర్ఆర్ఆర్ నిర్మాణం చేపట్టనున్నట్లు ప్రకటించారు. .ఉత్తర ప్రాంతంలోని 158.6 కి.మీ. పొడవున్న సంగారెడ్డి-తూప్రాన్-గజ్వేల్-చౌటుప్పల్ రోడ్డును, దక్షిణ ప్రాంతంలోని 189 కి.మీ.ల పొడవున్న చౌటుప్పల్ -షాద్ నగర్-సంగారెడ్డి రోడ్డును, జాతీయ రహదారులుగా ప్రకటించడానికి వీలుగా అప్ గ్రేడ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తోందన్నారు.రీజినల్ రింగు రోడ్డు హైదరాబాదు నగర ఉత్తర దక్షిణ ప్రాంతాలనూ, తూర్పు పశ్చిమ ప్రాంతాలనూ కలుపుతూ జాతీయ రహదారి నెట్ వర్క్‌తో అనుసంధానం చేయడం జరుగుతుందన్నారు. పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా తొలుత నాలుగు లేన్లతో నిర్మించి దానిని ఎనిమిది లేన్ల సామర్థ్యానికి విస్తరింపజేస్తామని మంత్రి భట్టి తెలిపారు. ఈ ప్రాజెక్టు వల్ల ఓఆర్ఆర్‌కు ఆర్ఆర్ఆర్‌కు మధ్య పలు పరిశ్రమలు, వాణిజ్య సేవలు, రవాణా పార్కులు మొదలైనవి అభివృద్ధి చెందుతాయన్నారు. ప్రాథమిక అంచనాల ప్రకారం ఆర్ఆర్ఆర్ ఉత్తర ప్రాంతం అభివృద్ధికి 13,522 కోట్ల రూపాయలు, దక్షిణ ప్రాంతాభివృద్ధికి 12,980 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని మంత్రి తెలిపారు. దీని కోసం ఈ బడ్జెట్ లో 1,525 కోట్ల రూపాయలు ప్రతిపాదిస్తున్నామని స్పష్టం చేశారు.

తెలంగాణ బడ్జెట్ 2024- 25 డిప్యూటీ సీఎం గురువారం అసెంబ్లీలో ప్రవేశ పెట్టారు. అంతకు ముందు బడ్జెట్‌కు రేవంత్ రెడ్డి కేబినెట్ ఆమోదం తెలిపింది. శాసనసభలో ప్రవేశపెట్టనున్న 2024- 25 వార్షిక సంవత్సరం బడ్జెట్ ప్రతులను ఉపముఖ్యమంత్రి ఆర్థిక శాఖ మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు సీఎం రేవంత్ రెడ్డి అందజేశారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో రూ.2.75 లక్షలతో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ను ప్రవేశ పెట్టారు. కేంద్ర బడ్జెట్ తర్వాత పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టాలని భావించినం దున ఇవాళ పూర్తి స్థాయి బడ్జెట్ ను ప్రవేశ పెట్టారు. మూలధన వ్యయం రూ.33,487 కోట్లుగా చెప్పారు. పన్నుల ద్వారా ఆదాయం 1,38,181.26 కోట్లు, పన్నేతర ఆదాయం రూ.35,208.44 కోట్లు, కేంద్ర పన్నుల్లో వాటా 26.216.28 కోట్లు, కేంద్రం గ్రాంట్లు 21,636.15 కోట్లుగా పేర్కొన్నారు. ఈ ఏడాది రూ.57,112 కోట్ల అప్పులు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదిం చింది.అన్నదాతలు ఉంటేనే అందరం ఉంటామన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వారిని అదుకునేందుకు అన్ని రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా వ్యవసాయ సాగు కోసం నీటి పారుదలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 34 భారీ, 39 మధ్యతరహా మొత్తం 73 నీటి పారుదల ప్రాజెక్టులను చేపట్టడం జరిగిందన్నారు. వాటిలో 42 ప్రాజెక్టులను (10 భారీ, 32 మధ్యతరహా) పూర్తి చేయడం జరిగింది. ప్రస్తుతం 24 భారీ, 7 మధ్యతరహా మొత్తం 31 ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయన్నారు. రీజినల్ రింగ్ రోడ్డుకు మహర్దశ.. నిర్మాణంపై సర్కార్ కీలక అప్డేట్!

బడ్జెట్ ముఖ్యాంశాలు

1) ఆరోగ్యశ్రీ పథకం కింద రూ. 10 లక్షల వరకు ఉచితంగా వైద్యం అందిస్తామని ప్రభు త్వం తెలిపింది. ప్రస్తుతం ఆరోగ్యశ్రీలో ఉన్న 1672 చికిత్సలలో 1375 చికిత్స లకు ప్యాకేజీ ధరలను సగటున 20 శాతానికి పెంచారు. అంతేకాదు ఇందులో 163 వ్యాధులను కొత్తగా చేర్చారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి ప్రత్యేక గుర్తింపు సంఖ్య కలిగిన డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డును జారీ చేసే విధానాన్ని ప్రవేశపెట్ట నున్నట్టుగా భట్టి విక్రమార్క చెప్పారు. త్వరలోనే ఈఎన్టీ ఆసుపత్రిని అందుబాటు లోకి తెస్తామన్నారు. వైద్య ఆరోగ్యశాఖకు ఈ బడ్జెట్ లో రూ.11,468 కోట్లు కేటాయించింది ప్రభుత్వం. 2) మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుకు రూ. 1500 కోట్లు మూసీ నది నీటిని శుద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి గా బాధ్యతలు తీసుకున్న తర్వాత యూకే ప్రభుత్వం తో ఈ విషయమై చర్చలు జరిపారు. హైద్రాబాద్ నగరానికి చెందిన ప్రజా ప్రతినిధులను యూకేకు తీసుకెళ్లి ప్రభు త్వం ఈ విషయమై చర్చించింది. ఈ క్రమంలోనే మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు కు ప్రభుత్వం రూ. 1500 కోట్లు కేటాయించింది.3) హైద్రాబాద్ రింగ్ రోడ్డుతో పాటు రీజినల్ రింగ్ రోడ్డు కు రాష్ట్ర ప్రభుత్వం రూ. 1,525 కోట్లు కేటాయి స్తు న్నట్టుగా ప్రభుత్వం తెలిపింది. పాతబస్తీలో మెట్రో విస్తరణకు రూ. 500 కోట్లు కేటాయించారు. మల్టీ మోడల్ సబర్బన్ రైల్ ట్రాన్స్ పోర్ట్ సిస్టమ్ కు రూ. 50 కోట్లు బడ్జెట్ లో ప్రతిపాదించారు. 4) జీహెచ్ఎంసీలో మౌలిక వసతులకు రూ. 3,065 కోట్లు జీహెచ్ఎంసీ పరిధిలో మౌలిక వసతులకు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లో రూ.3 ,065 కోట్లు కేటాయించింది. హెచ్ఎండీఏలో కూడా మౌలిక వసతుల కోసం రూ.500 కోట్లను కేటాయిం చినట్టుగా ప్రభుత్వం తెలిపింది. 5) మెట్రో వాటర్ వర్క్స్ కు రూ.3,385 కోట్లు, హైడ్రా సంస్థకు రూ. 200 కోట్లను కేటాయించినట్టుగా భట్టి విక్రమార్క వివరించారు. హైద్రాబాద్ నగర అభివృ ద్ధికి రూ. 10 వేల కోట్లు కేటాయించారు. విమా నాశ్రయం వరకు మెట్రో విస్తరణకు రూ. 100 కోట్లు కేటాయించినట్టుగా ప్రభు త్వం వెల్లడించింది.6) రూ.500లకు గ్యాస్ సిలిండర్ పథకానికి రూ. 723 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు రూ. 500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తు న్నారు. ఈ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.723 కోట్లను కేటాయించింది. 7) 200 యూనిట్ల వరకు పేదలకు ఉచిత విద్యుత్ ను అందిస్తామని హామీ ఇచ్చింది. ఈ పథకానికి ప్రభుత్వం రూ. 2,418 కోట్లను కేటాయించింది. రాష్ట్ర అప్పు లు రూ.6.70 లక్షల కోట్లకు పెరిగాయని.. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత తీసుకున్న అప్పు లు రూ.35,118 కోట్లని ఆయన వివరించారు. బీఆర్ఎస్ సర్కా్ర చేసిన అప్పులకు వడ్డీలతో కలిపి రూ. 42,892 కోట్లను చెల్లించామన్నారు.

టీ

మీడియా, జులై 25,అమరావతిబ్యూరో :

ఏపీ అసెంబ్లీలో శాంతిభద్రతలపై సీఎం చంద్రబాబు శ్వేతపత్రాన్ని విడుదల చేశారు. ఫ్యాక్షనిజం ఉన్న గ్రామాలపై శ్రద్ధపెట్టామని, టీడీపీ హయాంలోనే నేరాలు కట్టడి చేశామని ఆయన వెల్లడించారు. 2014-19 మధ్య కాలంలో శాంతి భద్రతలకు చర్యలు తీసుకున్నామన్నారు. 2019-2024 మధ్య కాలంలో ప్రభుత్వమే హింసను ప్రేరేపించిందని.. స్టేట్ స్పాన్సర్డ్ టెర్రరిజం అంటే ఏంటో గత ప్రభుత్వం చూపించిందని ఆయన విమర్శలు గుప్పించారు. వైసీపీ కక్షపూరిత చర్యలకు పోలీసులు ఆయుధాలుగా మారారన్నారు. తమ మాట వినని పోలీసులను వెకెన్సీ రిజర్వ్‌కు గత ప్రభుత్వం పంపించిందని.. ఐదేళ్లూ వీఆర్‌లో ఉన్న పోలీసు అధికారులూ ఉన్నారని చంద్రబాబు పేర్కొన్నారు. తన మీద చిన్నప్పటి నుంచి ఒక్క కేసు కూడా లేదని.. కానీ జగన్ ప్రభుత్వం



ఏపీ అసెంబ్లీలో శాంతిభద్రతలపై...

శ్వేతపత్రం విడుదల

వచ్చాక నాపై 17, పవన్ కళ్యాణ్ మీద 7 కేసులు పెట్టారని చెప్పారు. పవన్ రోడ్ మీద పడుకుని నిరసన తెలియచేసే పరిస్థితి కల్పించారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా బోండా ఉమ, బుద్దా వెంకన్నను అడ్డుకున్నారని.. లోకేష్ పాదయాత్రను అడ్డుకున్నారని ఈ సందర్భంగా వెల్లడించారు. లోకేష్ పాదయాత్రను అడ్డుకునేందుకు రాజమండ్రిలో వంతెన కూడా మూసేశారని చెప్పారు. స్టీల్ ప్లాంట్ కోసం నిరాహార దీక్ష చేస్తుంటే అరెస్ట్ చేశారని.. ధూళిపాళ నరేంద్ర, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిపై తప్పుడు కేసులు పెట్టారని సీఎం చంద్రబాబు తెలిపారు. ఆదిరెడ్డి అప్పారావు, పత్తిపాటి పుల్లారావు వంటి కుటుంబాలను ఇబ్బంది పెట్టారని.. స్పీకర్ అయ్యన్నపై కేసులు పెట్టారని.. తప్పుడు కేసులు పెట్టి కోడెలను అవమానించారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేసారు. ఆ అవమానంతోనే కోడెల ఊరేసుకుని ఆత్మహత్య చేసుకునేలా చేశారని ఆరోపించారు. ప్రస్తుత హోం మంత్రి అనిత మీద, కొందరు ఎస్సీల మీద కూడా ఎస్సీ అట్రాసిటీ కేసులు పెట్టారని చెప్పారు. అయ్యన్న మీద అత్యాచారం చేయబోయారనే కేసు పెట్టడం సిగ్గు చేటన్నారు. పైల్స్ ఆపరేషన్ చేయించుకుని రెస్ట్ తీసుకుంటున్న అచ్చెన్నని 600 కిలో మీటర్లు తిప్పారని మండిపడ్డారు. రఘురామకఅష్ణం రాజును జైల్లో పెట్టి కొడుతుంటే.. ఆనాటి సీఎం ఫోన్లో చూసి ఆనందించారని ఆగ్రహించారు. రఘు రామకఅష్ణం రాజును తన సొంత నియోజకవర్గానికి కూడా వెళ్లకుండా అడ్డుకున్నారన్నారు. ప్రధాని తన నియోజకవర్గానికి వచ్చినా రఘురామ వెళ్లలేకపోయారని వాపోయారు. తాను అమరావతి పర్యటనకు వెళ్తే అడ్డుకున్నారన్న సీఎం చంద్రబాబు.. అడ్డుకోవడం భావ ప్రకటనా స్వేచ్ఛ అని నాటి డీజీపీ కామెంట్ చేశారని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు.

మహారాష్ట్రలో

భారీ వర్షాలు : రెడ్ అలర్ట్

టీ మీడియా,జులై 25,ముంబయి :

మహారాష్ట్రను వర్షాలు ముంచెత్తుతున్నాయి. గురువారం భారీ వర్షాలు కురిసే అవకాశం వుండటంతో భారత వాతావరణ శాఖ మహారాష్ట్రకు, పూణెలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఐఎండి హెచ్చరికల మేరకు పూణెలోని పింపి, చించ్వాడ్, భోర్, వెల్హా, మావల్, ముల్షీ, హవేలా, ఖడక్వాస్లా ప్రాంతాల్లోని పాఠశాలలను మూసివేయాలని జిల్లా మెజిస్ట్రేట్ సుహాస్ దివాస్ ఆదేశాలు జారీ చేశారు. ఈ ప్రాంతాల్లోని ప్రజలు ఇళ్లలోనే ఉండాలని, తప్పనిసరి అయితేనే బయటకు వెళ్లాలని ఆయన ప్రజలకు సూచించారు. గురు, శుక్రవారాల్లో ముంబై నగరంలోని శివారు ప్రాంతాల్లో మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని బృహన్ ముంబై మెట్రోపాలిటన్ కౌన్సిల్ (బిఎంసి) తెలిపింది. ఇక జులై 24 ఉదయం 8 గంటల నుండి 25వ తేదీ ఉదయం 8 గంటలకు వరకు 44 మి.మీ వర్షపాతం నమోదైంది. తూర్పు శివారు ప్రాంతాల్లో 90 మి.మీ, పశ్చిమ శివారు ప్రాంతాల్లో 88 మి.మీ వర్షపాతం నమోదైందని బిఎంసి తెలిపింది.

కాగా, పూణెలో బుధవారం రాత్రి కురిసిన వర్షం కారణంగా ఏక్తా నగరి, విఠల్ నగర్ ప్రాంతాల్లోని ఇళ్లు, భవనాల్లోకి నీరు చేరింది. దీంతో పూణె అగ్నిమాపక సిబ్బంది పడవల సహాయంతో ఇళ్లలోని ప్రజలను తరలించేందుకు ప్రయత్నిస్తున్నారు. గురువారం ఉదయం 6 గంటల సమయంలో 40 క్యూసెక్కుల నీటిని ముఠా నదిలోకి పూనె అధికార

యంత్రాంగం విడుదల చేసింది. ఈరోజు ఉదయం నాలుగు గంటలకు 27203 క్యూసెక్కుల వేగంతో నీటిని విడుదల చేశారు. కుండపోత వర్షాలు కురుస్తున్న కారణంగా ఈ నది ఒడ్డున నివసించే వారు జాగ్రత్తగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. పాల్ఘర్, రత్నగిరి, సింధుదుర్గ్ మీదుగా గంటకు 50 నుండి 60 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని జిల్లా సమాచార కార్యాలయం అంచనా వేసింది. అలాగే కొల్హాపూర్, పూణెలోని ఘాట్ ప్రాంతల్లోకూడా గాలులు వీచే అవకాశం ఉంది.వర్షాల కారణంగా ముంబైలోని అంధేరి సబ్‌వేపై రాకపోకలను అధికారులు మూసివేశారు. ముంబై మెట్రోపాలిటన్ ప్రాంతం మొత్తానికి నీటిని సరఫరా చేసే 7 సరస్సుల్లో ఒకటైన విహార్ సరస్సు ఈరోజు తెల్లవారుజామున 3.50 గంటలకు పొంగిపొర్లింది.

రాష్ట్రపతి భవన్‌కు

తప్పని పేర్ల మార్పు

మీడియా,జులై25,న్యూఢిల్లీ :

2014లో మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి చారిత్రక ప్రదేశాలు, ప్రధాన వీధుల పేర్లను మార్పు చేస్తూ వస్తోంది. ముస్లిం ఆనవాళ్లు లేకుండా చేసేందుకు ఢిల్లీ, యుపి సహా పలు రాష్ట్రాల్లో పేర్లను మార్చింది. ఇటీవల రాష్ట్రపతి భవన్ నుండి ఇండియాగేట్ వరకు ఉండే రాజ్‌పథ్ మార్గాన్ని కూడా కర్తవ్యపథ్‌గా



మార్పు చేసింది. తాజాగా రాష్ట్రపతి భవన్‌లోనూ రెండు ప్రధానమైన హాల్స్ పేర్లను మార్చింది. 'దర్బార్‌హాల్', 'అశోక్ హాల్' పేర్లను 'గణతంత్ర మండపం', 'అశోక్ మండపం'గా మార్పు చేస్తున్నట్లు గురువారం ప్రకటించింది.రాష్ట్రపతి భవన్‌లో విదేశీయత (ఆంగ్లం) లేకుండా భారతీయ సాంస్కృతిక విలువలు, నైతికత ప్రతిబింబించేలా చేసేందుకు స్థిరమైన ప్రయత్నం జరుగుతోందని రాష్ట్రపతి భవన్ ఓ ప్రకటనలో తెలిపింది. భారత రాష్ట్రపతి కార్యాలయం, నివాస సముదాయమైన రాష్ట్రపతి భవన్ దేశానికి చిహ్నమని, ప్రజల అమూల్యమైన వారసత్వ సంపద అని, ఈ భవనాన్ని ప్రజలకు మరింత చేరువ చేసేందుకు కృషి చేస్తున్నామని పేర్కొంది. దీని ప్రకారం%ళ% రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాష్ట్రపతి భవన్‌లోని రెండు ముఖ్యమైన హాళ్లను గణతంత్ర మండపం, అశోక మండపంగా మార్చడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఆ ప్రకటన తెలిపింది.జాతీయ అవార్డుల ప్రధానం వంటి ముఖ్యమైన వేడుకలు, ఉత్సవాలను దర్బార్ హాల్‌లో నిర్వహిస్తుంటారు. బ్రిటీష్ పాలన నాటి దర్బార్ అనే పేరును మార్చి రిపబ్లిక్ దేశానికి గుర్తుగా గణతంత్ర మండపంగా మారుస్తున్నట్లు పేర్కొంది. ఇతర దేశాల అధ్యక్షులు, భారతీయ ప్రతినిధులకు విందు ఇచ్చేందుకు అశోక హాల్‌ను వినియోగిస్తారు. భాషలో ఏకరూపత, ఆంగ్ల పదాల జాడలను తొలగించేందుకు అశోక్‌హాల్‌ను అశోక మండపంగా మార్చినట్లు తెలిపింది.

డిజిటల్ మీడియాలో అగ్రగ్రామిగా ఉన్న స్పాట్ న్యూస్ స్పీడ్‌గా అందించే టీ-మీడియాలో పనిచేయడానికి, జిల్లా, నియోజక వర్గ, మండల ఇంచార్జీలు, విలేకరులు కావలెను.

విలేకరులు కావలెను.

Regd. No. 100/20

MEDIA

అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత

కొత్తవారికి అవకాశం ఉంటుంది.

ఆసక్తి కలవారు తమ వివరాలను క్రింది నెంబర్లకు పంపండి

8500515365, 7382990365, 8919710365

బడ్జెట్‌కు ఓ పద్ధతి, పద్దు లేదు

- గ్రామీణ వ్యవస్థను నిర్వీర్యం చేసేది
- రైతు శత్రుప్రభుత్వం అని తెలుస్తోంది
- మాజీ సీఎం కేసీఆర్ తీవ్ర విమర్శలు

టీ మీడియా,జులై 25,హైదరాబాద్ బ్యూరో :

తెలంగాణ బడ్జెట్‌పై మాజీ సీఎం కేసీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. భట్టి పద్దు బడ్జెట్‌లాగా లేదు.. రాజకీయ ప్రసంగంలా ఉందని ఎద్దేవా చేశారు. బడ్జెట్ వాస్తవానికి దూరంగా ఉందన్నారు. భట్టి విక్రమార్క బడ్జెట్?ను నొక్కి నొక్కి చెప్పడం తప్ప వాస్తవం లేదన్నారు. రాష్ట్రం మీద, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మీద తమకు పూర్తిస్థాయిలో అవగాహన ఉందన్నారు. ఏ ఒక్క కొత్త సంక్షేమ పథకం లేదని విమర్శించారు. ప్రతి ఒక్క అంశాన్ని కూలంకశంగా చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. గ్రామీణ వ్యవస్థను నిర్వీర్యం చేసే బడ్జెట్ ఇది అని కౌంటర్ ఇచ్చారు. ఈ ప్రభుత్వానికి ఒక పాలసీ లేదు.. విధానం లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చీల్చిచెండాడు తామన్నారు. ఈ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిందని మండిపడ్డారు. బడ్జెట్‌లో దళితబంధు ప్రస్తావన ఎక్కడా లేదన్నారు. మత్స్యకారులకు భరోసా కల్పించలేదని తెలిపారు. ఏ ఒక్క కొత్త సంక్షేమ పథకం ప్రకటించలేదని చెప్పారు. ఈ బడ్జెట్ లో మహిళలకు ఎలాంటి లబ్ధిచేకూరలేదన్నారు.తాము కూడా ప్రభుత్వానికి సమయం ఇవ్వాలని ఆరునెలలు ఆగినట్లు తెలిపారు. అందులో భాగంగానే అసెంబ్లీకి కూడా తాను రాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏ సంక్షేమ పథకంపై పాలసీ చేసినట్లు ఎక్కడా కనిపించలేదన్నారు. వ్యవసాయం రంగంపై కూడా బడ్జెట్ నిరుత్సాహపరిచే విధంగా ఉందన్నారు. తామ పరిపాలనలో రెండుసార్లు రైతుబంధు ఇచ్చామన్నారు. తమకు వ్యవసాయంపై స్పష్టమైన అవగాహన ఉందని చెప్పారు. రైతుల సంక్షేమం కోసం ఖర్చుపెట్టిన డబ్బులను తామేదో దుర్వినియోగం చేశామని ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. కానీ ఈ బడ్జెట్లో రైతుల కోసం ఎలాంటి విధానాలు ప్రకటించలేదన్నారు. ఇది పూర్తిగా రైతు శత్రుప్రభుత్వం అని తెలుస్తోందన్నారు. ఎనిమిది నెలలు అవుతున్నా ధాన్యం కొనుగోలు చేయలేదు, విద్యుత్, నీరు సరఫరా చేయలేదని విమర్శించారు. వృత్తికార్మికులను, రైతులను ఈ ప్రభుత్వం వంచించిందన్నారు. ఇండస్ట్రియల్, ఐటీ, వ్యవసాయ, అభివృద్ధి పాలసీ ఏంటని నిలదీశారు. బడ్జెట్?కు ఓ పద్ధతి పద్దు లేదన్నారు. ఇది పేదల రైతుల బడ్జెట్ కాదని చెప్పారు.

ఫుడ్ ఇన్స్పెక్టర్ అవతారం ఎత్తిన విలేకరుల ముఠా అరెస్ట్

టీ మీడియా,జులై 25,ఏలూరు (ఏపీ):

ఫుడ్ సేఫ్టీ అధికారులమంటూ వ్యాపారస్తుల్ని బెదిరించి డబ్బులు వసూలు చేసిన కేసులో నలుగురు వ్యక్తులు కలిగిన ముఠాను ఏలూరు రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను ఏలూరు డి.ఎస్.పి శ్రీనివాసులు మీడియాకు వెల్లడించారు. ఏలూరు నగరపాలక సంస్థ 19వ డివిజన్ కొత్తూరు ఇందిరమ్మ కాలనీ చెందిన మండల అప్పలనాయుడు చిన్న హోటల్ ను నడుపుతున్నాడు. ఇటీవల కొందరు ఈజీ మనీ సంపాదనలో పడి విలేకరులు వృత్తులను ఎంచుకొని దాని ముసుగులో నేరాలకు పాల్పడుతున్నారు. ఇందులో ప్రధాన సూత్రధారులైన మంగళ వెంకట దుర్గ ఏలూరులోని లోకల్ ఛానల్ లో వివేకరుగా పనిచేస్తుంది. ఆమె ఒక పథకం ప్రకారం ఇందిరమ్మ కాలనీలో మండల అప్పలనాయుడు హోటల్ కి వెళ్ళింది. ఆ దుకాణ యజమాని ఎక్కడ అని అడిగి హోటల్లో అన్ని పరిశీలించి తాను ఫుడ్ సేఫ్టీ అధికారిని.. హోటల్ ఏమి సరిగా లేవని ఆ హోటల్ యజమాని అప్పలనాయుడుని బెదిరించింది. కనీసం లైసెన్స్ లేకుండా హోటల్ ను ఎలా నడుపుతున్నారని, దీనిపై చర్యలు తీసుకుంటామని బెదిరించింది. దీనికి భయపడిన అప్పలనాయుడు వెంటనే లైసెన్స్ తీసుకుంటాను ఇకనుంచి నిబంధనలు పాటిస్తానని చెప్పాడు. అప్పటికి ఆ యజమాని మాటలు వినకుండా మరొక వ్యక్తికి ఫోన్ చేసింది. రూ 10,000 ఇస్తే విడిచిపెడతామని డిమాండ్ చేశారు. వీరి ప్రవర్తన పై అనుమానం వచ్చిన యజమానికి సీసీ కెమెరాలు దగ్గర తీసుకువెళ్లి డబ్బులు ఇస్తాను చెప్పి ఈ విషయాన్ని అందర్నీ అడగగా వాళ్ళు నకిలేని అధికారులు తెలిసింది వెంటనే ఈ విషయాన్ని జిల్లా ఎస్పీకి ఆన్లైన్ ద్వారా తెలియజేయడంతో వేలూరు పోలీస్ స్టేషన్ వచ్చేసి దర్యాప్ చేసి ప్రధాన నిందితురాలు అయిన వెంకట దుర్గా దేవి పాట సహకరించి బుక్కురి దేవి ప్రసాద్, అగ్గాల ఉమామహేశ్వరి, పులిగా రాంబాబులను అరెస్టు చేసినట్లు డీఎస్పీ తెలిపారు..వారి వద్ద నుండి రెండు మొబైల్ ఫోన్స్ రెండు ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేశారు. ఈ కేస్ చేదించిన ఎస్సై రాజారెడ్డిని ఆయన అభినందించారు. ఎవరైనా అధికారులు అంటూ డబ్బులు డిమాండ్ చేస్తే తక్షణమే పోలీసులు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు.

సిఎం చంద్రబాబును కలిసిన ఆవులపల్లి రైతులు

టీ మీడియా,జులై 25,సోమల :

సోమల(మం)ఆవులపల్లి వద్ద సీతమ్మచెరువు పై అక్రమంగా నిర్మిస్తున్న ప్రాజెక్ట్ ను రద్దు చేయాలని కోరుతూ ఆవుల పల్లె గ్రామానికి చెందిన పలువురు రైతులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కలసి వినతి పత్రాన్ని అందజేసినట్టు తెలిపారు. జి.ఓ.ఆర్.టి.నెం.461 రద్దు చేయాలని రైతులు విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వంలో ఆవులపల్లి ప్రాజెక్ట్ పనులకు అభ్యంతరం తెలిపినందుకు తమ పై అక్రమ కేసులు బనాయించారని చంద్రబాబు కు వివరిస్తూ సీతమ్మ చెరువును పునరుద్ధించాలని ముఖ్యమంత్రి ని కోరినట్లు తెలిపారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో సోంపల్లి లక్ష్మీపతి నాయుడు, గుత్తా గుణ శేఖర్ నాయుడు, చంద్ర ఆచారి, యాదవ నాయుడు, తేజ, రమణమూర్తి ఉన్నారు.

కాంగ్రెస్ + తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ = గాడిద గుడ్డేనా?

- కేంద్ర మంత్రి బండి సంజయ్ సెటైర్లు

టీ మీడియా, జులై 25,హైదరాబాద్ :

తెలంగాణ బడ్జెట్‌పై కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను రాబోయే ఐదేళ్లలో కూడా అమలు చేయడం అసాధ్యమని బడ్జెట్‌తో తేలిపోయిందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అప్పులకు.. మీరిచ్చిన అలవి కాని హామీలకు మధ్య ఉన్న అంతరాన్ని గ్రహించాలని ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కకు సూచించారు. బడ్జెట్‌లో ఏ ఒక్క నియోజకవర్గం ఊసే లేదని.. సీఎం సహా మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలంతా రాజీనామా చేస్తారా అని ప్రశ్నించారు. కేంద్ర బడ్జెట్ ప్రసంగంలో తెలంగాణ పేరు రాలేదని.. రాష్ట్రానికి ఘోర అన్యాయం ప్రజలను రెచ్చగొట్టిన కాంగ్రెస్ నేతలు రాష్ట్ర బడ్జెట్‌లో ఏ ఒక్క జిల్లా, నియోజకవర్గం ప్రస్తావన చేయలేదు కదా.. దీనికేం సమాధానం చెబుతారని నిలదీశారు. బడ్జెట్‌లో పేరు ప్రస్తావించకపోయినంత మాత్రాన ఆ ప్రాంతాలకు అన్యాయం చేసినట్లా? రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల మధ్య చిచ్చుపెట్టాలని చూస్తారా? అని ప్రశ్నలు గుప్పించారు.గాడిద గుడ్డు పెట్టడం ఎంత నిజమో, కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ అమలు చేయడం అంతే నిజమనే దానికి బడ్జెట్ నిదర్శనమని సైటర్లు వేశారు. కాంగ్రెస్ ం రాష్ట్ర బడ్జెట్ = గాడిద గుడ్డేనా? 6 గ్యారంటీలు ం రాష్ట్ర బడ్జెట్ = గాడిద గుడ్డేనా? భట్టి విక్రమార్క గారు.. మీరు చదివింది ఆర్థిక బడ్జెట్టా లేక అప్పుల పత్రమా? అప్పులున్నందున హామీలను అమలు చేయలేమని చేతులెత్తేస్తున్నారా? అప్పులున్న విషయం ముందు మీకు తెలిసి కూడా 6 గ్యారంటీలిచ్చిన మీరు వాటన్నింటికీ బడ్జెట్‌లో నిధులెందుకు కేటాయించలేదు? 6 గ్యారంటీలు సహా హామీల అమలుపై చర్చ జరగకుండా ఉండేందుకే కేంద్రాన్ని బదనాం చేయాలనుకుంటున్నారా?బడ్జెట్ కేటాయింపులకు సరిపడ ఆదాయం ఎక్కడి నుండి సమకూర్చుకుంటారో బడ్జెట్ లో లెక్కా పత్రం చూపకపోవడం విడ్డూరం. సర్కారీ భూములన్నీ అడ్డికి పావుశేరు అమ్మాలనుకుంటున్నారా? హామీలను అమలు చేయడం చేతకాని కాంగ్రెస్ కు మాటలెక్కువని బడ్జెట్ చూస్తే అర్థమవుతోంది. రూ.లక్షన్నర కోట్లతో నిర్మిస్తామన్న మూసీ రివర్ ఫ్రంట్‌కు బడ్జెట్‌లో పైసా కేటాయించని మీరా కేంద్రంపై విమర్శలు చేసేది? ఒక వర్గం ఓట్ల కోసం కాంగ్రెస్ పార్టీ మెజారిటీ హిందూ ప్రజలకు తీవ్రమైన నష్టం చేయడమేనా మైనారిటీ డిక్లరేషన్ అంటే?రుణమాఫీవల్ల రైతులకు లాభం కంటే నష్టమే జరిగిందని ప్రభుత్వమే ఒప్పుకుంది. రైతులకు జరిగిన నష్టాన్ని పూడ్చి డిఫాల్టర్ల జాబితా నుండి తొలగిస్తారా, లేదా చెప్పాలి. ఏడాదిపాటు నష్టపోయిన 'రైతు భరోసా', రూ.500 బోనస్, పంట నష్ట పరిహారం నిధులను కూడా ఈ ఏడాది చెల్లిస్తారా, లేదా? ఇప్పటికైనా పీఎం ఫసల్ బీమాలో చేరాలని నిర్ణయించడం సంతోషం. 90 లక్షల తెల్ల రేషన్ కార్డులుంటే 39 లక్షల మందికే గ్యాస్ సబ్సిడీ ఇచ్చి గొప్పలు చెప్పుకోవడం దారుణం. 50 లక్షల మంది అర్హులకు రూ.500 సబ్సిడీని ఎగ్గొట్టి మహిళల్లో వెలుగులు నింపామని చెప్పుకోవడం సిగ్గు చేటు. ఇందిరమ్మ ఇండ్లు, ట్రిపుల్ ఆర్ నిర్మాణంలో కేంద్ర నిధులున్నాయని బడ్జెట్‌లో ప్రస్తావించకపోవడం విడ్డూరమ"ని బండి సంజయ్ విమర్శించారు.

టీకాలు తప్పనిసరి

- టీబీ నోడల్ పర్సన్ జయప్రకాష్

టీ మీడియా,జులై 25,రాజోలి :

గర్భిణీ స్త్రీలకు, శిశువులకు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించాలని రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టిబి నోడల్ పర్సన్ జయప్రకాష్ చెప్పారు. బుధవారం ఆయన రాజోలి మండల కేంద్రము లోని ఆరోగ్య ఉపకేంద్రం ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఆశా కార్యకర్త గర్భిణీ స్త్రీలను, శిశువులను టీకా కేంద్రము నకు తరలించి టీకాలు ఇప్పించాలని ఆయన అన్నారు, వ్యాధి నిరోధక టీకాలు టీకాలు తీసుకున్న వారికి రెండవ డోస్ ఎప్పుడు, ఎక్కడ వేయించుకోవాలో తదితర వివరాలు వారికి చెప్పాలని ఆయన అన్నారు. గర్భిణీ స్త్రీలు కాన్పు ఇంటి దగ్గర కాకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు కావాలన్నారు. అప్పుడే తల్లి బిడ్డా క్షేమంగా ఆరోగ్యంగా ఉంటారని ఆయన మాట్లాడుతూ తెలిపారు. ఈ కార్యక్రమం లో హెల్త్ అసిస్టెంట్ రంజిత్ కుమార్, ఏ ఎన్ ఎం మద్దమ్మ, ఆశా లు పాల్గొన్నారు.

నవోదయ సెలక్షన్ టెస్ట్ నోటిఫికేషన్ విడుదల

టీ మీడియా, జులై 25, వనపర్తి బ్యూరో :

దేశవ్యాప్తంగా ఉన్న 653 నవోదయ విద్యాలయాల్లో ఆరో తరగతి ప్రవేశాలకు జవహర్ నవోదయ విద్యాలయ సెలక్షన్ టెస్ట్%-%2025 నోటిఫికేషన్ విడుదలైంది. ఈ సీట్ల భర్తీకి ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారు. మొత్తం సీట్ల సంఖ్య: 653. తెలుగు రాష్ట్రాల్లో జేఎన్‌వీలు: తెలంగాణ %-%09, ఆంధ్రప్రదేశ్%-%15 విద్యాలయాలున్నాయి. అర్హత: 2024%-%25 విద్యా సంవత్సరంలో ఐదో తరగతి చదువుతూ ఉండాలి. 01.05.2013 నుంచి 31.07.2015 మధ్య జన్మించిన విద్యార్థులు అర్హులు. ఎంపిక విధానం: ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపికచేస్తారు.పరీక్ష విధానం: మొత్తం 100 మార్కులకు 80 ఆబ్జెక్టివ్ టైప్ ప్రశ్నలు ఉంటాయి. మెంటల్ ఎబిలిటీ(40 ప్రశ్నలు, 50 మార్కులు), అర్థమేటిక్(20 ప్రశ్నలు, 25 మార్కులు), లాంగ్వేజ్(20 ప్రశ్నలు, 25 మార్కులు) సబ్జెక్ట్‌లు ఉంటాయి. ఓఎంఆర్ సీట్‌లో నాలుగు ఆప్షన్స్‌లో ఒకటి సమాధానం పెన్ సాయంతో దిద్దాలి. బ్లూ/బ్లాక్ బాల్ పాయింట్ పెన్ ఉపయోగించాలి. పరీక్ష సమయం రెండు గంటలు. దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది: 16.09.2024 వెబ్‌సైట్: www.navodaya.gov.in.

ఎస్పీని ఘనంగా సన్మానించిన జిల్లా ప్రెస్ క్లబ్ సభ్యులు

- జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంబటి స్వామి

టీ మీడియా, జులై 25, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా ఎస్పీగా ఇటీవలే నూతన బాధ్యతలు చేపట్టిన రావుల గిరిధర్ ను జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంబటి స్వామి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులందరూ మర్యాద పూర్వకంగా కలిసి శాలువా, బొకేలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ అదేవిధంగా సమాజాన్ని పట్టిపీడిస్తున్న గంజాయి లాంటి మత్తు పదార్థాలను పెకటి వేళ్ళతో నిర్మూలించాలని అందుకు ప్రెస్ క్లబ్ సభ్యులందరూ ఇందులో భాగస్వాములు కావాలని ఆయన ప్రెస్ క్లబ్ సభ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అంబటి స్వామి, గౌరవ సలహాదారులు డాక్టర్ సురేష్ శెట్టి, ప్రధాన కార్యదర్శి పి పవన్ కుమార్, కోశాధికారి రామకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు డి రవిప్రసాద్,కె. ఆంజనేయులు, కె హుస్సేన్, కార్యదర్శి కె శేఖర్, విష్ణు, ప్రవీణ్ కుమార్, బాలరాజు తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

సుగంధం అరటికి జియో ట్యాగ్ ప్రతిపాదన..

- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా...

టీ మీడియా, జూలై 25, మహానంది:

మహానంది మండల పరిధిలో రైతులు పండించే కొన్ని వేల ఎకరాల సుగంధం అరటి పంటకు జియో ట్యాగ్ ఏర్పాటు చేయాలని మండల రైతుల కోరడంతో కలెక్టర్ రాజకుమారి గణియా సానుకూలంగా స్పందించారు. నంద్యాల జిల్లా బనగానపల్లి లో లభించే, బంగినపల్లి మామిడికి జియో ట్యాగ్ ఏర్పాటు ఉంది కావున మహానంది మండలంలో పండించే సుగంధం అరటికీ కూడా జియో ట్యాగ్ ఏర్పాటు చేస్తే, దేశంలో మంచి గుర్తింపు వస్తుందని, రైతుల కష్టానికి మంచి ఫలితం ఉంటుందని కలెక్టర్ అన్నారు. గురువారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలోని కలెక్షన్ సెంటర్లో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. అరటి పంటకు ఎకరాకు లక్ష 15 వేలు, పసుపు పంటకు ఎకరాకు రెండు లక్షలు, బ్యాంకు నుండి రుణం తీసుకునే సదుపాయం ఉందని, రైతులకు బ్యాంకర్లు సహకరించాలని కోరారు. బుక్కాపురం గ్రామంలో నిర్మించిన కోల్డ్ స్టోరేజ్ నకు విద్యుత్ సరఫరా అందించి, రైతులకు అందుబాటులోకి తేవాలని అన్నారు. మన నంద్యాల జిల్లాలో ఎన్‌ఆర్జిసి హార్టికల్చర్ కు 6 ఎకరాలు అవసరమని, ఇప్పటికీ 2,500 ఎకరాలలో మాత్రమే రైతులు హార్టికల్చర్ కు ముందుకు వచ్చారన్నారు. ప్రభుత్వం తరఫున వెయ్యి ఎకరాలు హార్టికల్చర్ పంటలు అందులో 400 ఎకరాలు ఆయిల్ పంటలకు మిగిలినవి, హార్టికల్చర్ కు అవసరమని, దానికి రైతులు సానుకూలంగా ముందుకు రావాలని కోరారు. ముఖ్యంగా రైతులు సేంద్రియ వ్యవసాయానికి అలవాటు పడాలని, ఈ సేంద్ వ్యవసాయ వలన పంట దిగుబడి పెరిగి రైతులు అధిక లాభాలు చవిచూడవచ్చు అని అన్నారు. ప్రతి రైతువారి పంటలో అంతర్ పంటలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. అనంతరం కలెక్టర్ అల్లినగరం, శ్రీ నగరం గ్రామాల్లో అరటి, బొప్పాయి, పసుపు పంటలను రైతులతో కలిసి పరిశీలించారు. తరువాత మహానంది గ్రామంలోని చెంచు కాలనీ పర్యటించారు. గిరిజనులకు చెంచు కాలనీ సమీపంలో ఇచ్చిన 36 ఎకరాల్లో ఉండాయి కంపెనీ ఆధ్వర్యంలో ఉద్యాన పంటలు మామిడి, జామ పంటల పర్యవేక్షణ సరిగ్గా లేక పిచ్చి మొక్కలు ఎక్కువగా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడ గిరిజనుల పొలాలు పరిశీలించి, వారితో పంట సాగుకు సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. గిరిజనులు కలెక్టర్ తో పంట సాగుకు కావలసిన, విద్యుత్ సరఫరా లేకపోవడంతో మోటర్లు నిరుపయోగంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నీటిని స్టోరేజ్ చేసుకునేందుకు గిరిజనులు ఎకరాకు 30 కుంటలు లోతుగా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. కుంటలు లోతుగా ఉండటం వలన నీటి నిలువ ఎక్కువ పెంచుకోవచ్చని అన్నారు. తదనంతరం చెంచుగూడెం పర్యటించి గిరిజనులతో నీటి సమస్య, విద్యుత్ సమస్య గురించి తెలుసుకొని వారితో ముచ్చటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గిరిజనుల పిల్లలు బడులకు వెళ్తున్నారా లేదా అని ఆరా తీసి, అంగన్వాడి స్కూల్ ఎంత దూరంలో ఉందని కనుక్కొన్నారు. గిరిజనపిల్లలు కనీసం పదవ తరగతి వరకు అయినా చదువుకోవాలని అన్నారు. గిరిజన మహిళలు పనులకు ఎక్కడికి వెళుతున్నారని ఆరా తీశారు. గూడెంలో ఎవరికైనా ఆరోగ్య సమస్యలు తలెత్తితే మండల వైద్య అధికారులు అందుబాటులో ఉంటున్నారా లేదా అని చర్చించారు. గిరిజనులకు వారి సమస్యలు సానుకూలంగా విని త్వరితగతిన ఆ సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ జిల్లా అధికారి నాగరాజు, మండల అధికారి శ్రీధర్, మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర రెడ్డి, డిప్యూటీ తాహసిల్దార్ శ్రీనివాసులు, ఎంఈఓ రామసుబ్బయ్య, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ఈ.ఓ.ఆర్డి. శివనాగ జ్యోతి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ పవన్, హార్టికల్చర్ సిబ్బంది, మండల రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పాము కాటుకు మహిళా మృతి

టీ మీడియా, జూలై 25, మహానంది:

సత్య సాయి అనంతపురం జిల్లా పాత అనంతపురం ప్రాంతానికి చెందిన పుల్ల కురువ లక్ష్మీదేవి(58) పాము కాటుతో మృతి చెందిందని ఎస్సై జి.నాగేంద్రప్రసాద్ గురువారం తెలిపారు. కురువ లక్ష్మీదేవి గాజులపల్లి గ్రామ సమీపంలోని, శ్రీ సర్వ లక్ష్మీనరసింహస్వామి నల్లమల అటవీ ప్రాంతంలోని, ఎర్ర వంక వాగులో వజ్రాల వేట కోసం ఇతరులతో కలిసి పది రోజుల క్రితం వచ్చినట్లు తెలిపారు. అటవీ సమీప గ్రామంగా ఉన్న ఆంజనేయపురం గ్రామంలోని పూరిపాకలో బస చేస్తుండేవారు. అయితే ఈమె బుధవారం రాత్రి బట్టల కోసం బ్యాగ్ లో చెయ్యి పెట్టడంతో, అప్పటికే బ్యాగ్ లో దూరి ఉన్న పాము కాటు వేసింది. సహచర మహిళలు చికిత్స నిమిత్త నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించగా, మార్గమధ్యంలోని మృతి చెందిందన్నారు. మృతురాలికి కొన్నేళ్ల క్రితం భర్త చనిపోయారనీ, ఒక కుమారుడు, ముగ్గురు కూతుళ్లు ఉన్నారని చెప్పారు. మృతురాలి కుమారుడు ఆదినారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని వారి స్వగ్రామానికి పంపించినట్లు ఎస్ఐ తెలిపారు.

మాదాపూర్‌లో రేవ్ పార్టీ.. రియల్టర్లు, విద్యార్థులు అరెస్ట్

టీ మీడియా, జులై 25, మాదాపూర్ :

మాదాపూర్‌లోని ఓ అపార్ట్‌మెంట్‌లో నిర్వహించిన రేవ్ పార్టీని తెలంగాణ టాస్క్‌ఫోర్స్ పోలీసులు భగ్నం చేశారు. ఈ పార్టీవి వచ్చిన 14 మంది యువకులతో పాటు ఆరుగురు మహిళలను అదుపులోకి తీసుకున్నారు. ఐదుగురు పార్టీ నిర్వాహకులపై కేసు నమోదు చేశారు.అయితే, ఈ రేవ్ పార్టీలో ఒక గ్రాము కొకైన్, రెండు గ్రాముల ఎండీఎంఏ, డ్రగ్స్ సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. మొత్తం రూ.1.25 లక్షల విలువైన మద్యం, డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. బేగంపేటకు చెందిన నాగరాజు పుట్టినరోజు సందర్భంగా ఈ రేవ్ పార్టీ నిర్వహించినట్లు పోలీసులు గుర్తించారు. ఈవెంట్ ప్రమోటర్ కిషోర్‌ను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

మౌలాలి స్వామిని దర్శించుకున్న వైసిపి నాయకులు మధుసూదన్ రెడ్డి

టీ మీడియా, జూలై 25, మహానంది:

మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని మెట్టలో గురువారం జార్తుల వేడుకలు సందర్భంగా మౌలాలి స్వామివారిని వైసిపి నాయకులు కొండా మధుసూదన్ రెడ్డి దర్శించుకుని ఫాతెహాలు నిర్వహించుకున్నారు. మొహర్రం పండుగ ముగిసిన తొమ్మిది రోజులకు జార్తల వేడుకలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది.అనంతరం గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన విందులో ఆయన పాల్గొన్నారు.

ఎసిబి వలలో సబ్ రిజిస్టర్

టీ మీడియా,జులై 25,పరకాల :

హనుమకొండ జిల్లా పరకాల సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఏసీబీ అధికారుల దాడులు సబ్ రిజిస్టర్ సునీత, ప్రవేట్ డాక్యుమెంటల్ ఆపరేటర్ బి .నరేష్ గిఫ్ట్ డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ కోసం శ్రీనివాస్ అనే వ్యక్తి సంప్రదించగా డబ్బులు డిమాండ్ చేయడంతో శ్రీనివాస్ ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో 80,000 నగదు ఇస్తుండగా సబ్ రిజిస్టర్ తో పాటు, ప్రవేటు ఆపరేటర్ ను పట్టుకున్న ఏసీబీ అధికారులు

బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం

- రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు : ఎస్ఎఫ్ఐ

టీ మీడియా, జులై 25, హైదరాబాద్:

తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం చేసిందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ అభిప్రాయం వ్యక్తం చేసింది. అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 7.3% ఇది గత ఓటాన్ బడ్జెట్లో కేటాయించిన బడ్జెట్ కంటే తక్కువ.గత బడ్జెట్లో విద్యారంగానికి 21,389 కోట్ల రూపాయలు కేటాయించింది. అది ప్రస్తుతం 21,292కోట్లు కేటాయించారు. ఈ నిధులతో ప్రస్తుతం ప్రభుత్వ విద్య యే మాత్రం అభివృద్ధి కాదని ఎస్ఎఫ్ భావిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పెట్టినట్లు ప్రతి మండలంలో తెలంగాణ మోడల్ ఇంటర్నేషనల్ పాఠశాలలు ఏర్పాటు చేస్తామని చెప్పినది.కానీ దాని ఊసు ఈ బడ్జెట్లో లేదు. ప్రతి రెండు గ్రామాలకు ఒక గురుకులం అని అన్నారు.దాని గురించి చర్చే లేదు. యూనివర్శిటీల అభివృద్ధి రాష్ట్రంలో 500 కోట్లతో ఎలా సాధ్యం అవుతుంది. వీటిలో ఉస్మానియా, మహిళా యూనివర్సిటీ 200 కోట్లు పోనూ 300 కోట్లు పలహారం పంచినట్లు పంచారు. యూనివర్శీటీల నిర్వహణ మినహా అభివృద్ధికి యూనివర్శిటీలు నోచుకోవు. ప్రజా ప్రభుత్వం ఎలా ప్రభుత్వ విద్యను అభివృద్ధి చేస్తుందో తెలపాలని ఎస్ఎఫ్ఐఐ ప్రశ్నిస్తుంది. రాష్ట్రంలో గత బిఆర్ఎస్ పాలనలో యూనివర్శీటీలు దెబ్బతిన్నాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మెస్,భవనాలు, ఖాళీల భర్తీ, మౌళిక సదుపాయాలు కల్పిస్తామని ప్రతి యూనివర్శీటీకి అభివృద్ధికి నిధులు ఇస్తామని చెప్పారు. ఉస్మానియా కు 1000కోట్లు,మహిళ యూనివర్శీటీఅభివృద్ధి కోసం. 500 కోట్లు నిధులు నిర్వహణ, బాసర ఐఐఐటి అభివృద్ధి, అలాగే ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లా కేంద్రాలలో నూతన యూనివర్శీటీలు కోసం కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కానీ యూనివర్శీటీలు అభివృద్ధి కోసం 500కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుంది. రాష్ట్రంలో ఉన్న 11 రాష్ట్ర యూనివర్శీటీలకు కనీసం నిర్వహణకు కూడా ని